# హనీ

● తాడేపల్లి భాగ్యలక్ష్మి మాధవ్ ●

**"రాజా!" "నీకీ ఉత్తరం అందేసరికి.... నీ ఈ హనీ ఈలోకంలోనే ఉండదు. కానీ రాజా! నీ హృదయంలో నీ హనీ ఎప్పుడూ బ్రతికే ఉంటుంది.... అది చాలు నాకు...**

ఎంతో ఆశతో .... మరెంతో ప్రేమతో నువ్వు నన్ను నీదాన్నిగా చేసుకోవాలని పడే తపన నాకు తెలుసు.

అంతటి అదృష్టమే నాకుంటే మనం విన్నప్పుడే ఇలా వేరయే వారమే కాదు....

నీకు గుర్తుందనుకుంటాను... అమ్మా... నాన్నా, నేనూ తిరుపతి బయలుదేరుతుంటే... నేను కూడా వస్తానని నువ్వెంతగోల చేశావో.... అపుడు ఆంటీ ఎంత వెక్కిరించిందో.... ఏమమ్మా! కోడలుపిల్లా! పెళ్ళికాకుండానే మా వాడిని కొంగున కట్టుకుని తిరుగుదామనుకుంటున్నావేమో... అదేం కుదరదు... ఎప్పటికైనా... మావాడిదే పై చేయి....

పెళ్ళి అంటే సరైన అర్థం తెలియని నాకు.... ఆ మాటలకే ఒళ్ళు పులకరించింది.

రాజా నావాడు.... అన్న భావన అపుడే ఏర్పడిపోయింది.

హనీ! అంటే నీకు తెలుసా అని అడిగావు నువ్వు ఒకరోజు.

తేనె పెద్ద నీకే తెలిసినట్టు.... ఎక్కిరించాను నేను.

అదికాదు... తేనె ఎలా ఉంటుంది?

తియ్యగా! అది కూడా తెలియదా? నవ్వాపుకోలేక పోయాను.

ఓయ్ పిచ్చి ముఖమా! ఎందుకడిగానో తెలుసా?

ఎందుకు?

ఎందుకా? నా సోనీ మాటలు తేనె మాటలు అందుకే ఇక నుంచీ నీ పేరు హనీ.... సోనీ కాదు.

వాళ్లే పెద్ద గొప్ప జడపట్టుకోబోయిన నీకు అందకుండా పరుగెత్తాను.

◆◆◆

**నా శరీరము, మనసూ రెండూ దూదిపింజల్లా గాలిలో తేలుతున్నాయి.**

◆◆◆

స్టేషన్‌కి నువ్వు కూడా వచ్చావు. రైలు కదులుతూంటే బిక్క ముఖం వేసిన నిన్ను చూస్తే... నాకెంతో జాలేసిందనీ రైల్లోంచి దూకాలనిపించింది.

అదే ఆఖరిసారిగా నిన్ను చూడటం.

తర్వాత అనుకోకుండా కలిసిన నన్ను చూసి నువ్వు బ్రతికే ఉన్నావా, థాంక్‌గాడ్ అంటూ సంతోషంతో అలా నడిరోడ్డు మీద నన్ను చుట్టేసినపుడు....

ఓహ్... ఆ ఆనందం ఏమని చెప్పనూ... కానీ.... రాజా.... ఆ ఆనందం క్షణం మాత్రమే. తర్వాత బాధపడ్డాను... అసలు నీకెందుకు కనిపించానా అని అప్పటి నుంచీ.... నా గతాన్ని చెప్పి..... ఒక్కసారి నీ గుండెల్లో తలదాచుకోవాలనీ.... కరువు తీరా.... ఏడ్వాలనీ... కానీ.... నువ్వా అవకాశం నాకీయందే... నీ ధోరణే నీది కానీ, నా మాట వినేటట్లు లేవు. అందుకే తప్పని సరిగా నిన్నెదిరించేదాన్ని. నువ్వంటే నాకిష్టం లేనట్లుగా విసుగు ప్రదర్శించేదాన్ని. ఎందుకో తెలుసా? ఎక్కడ నువ్వు నన్ను నీ దానిని కమ్మంటావేమోనన్న భయం. ఎలా ఈ నిజం నీకు చెప్పాలో తెలియని అయోమయం. నీ ముఖంలోకి సూటిగా చూడలేని భయం. అందుకే నిన్ను తప్పించుకు తిరగాలని నా ఇంటి

అడ్రస్ కూడా చెప్పని కారణం...

"కానీ, నిన్ను చూడకుండా నా బలహీనతే. ప్రతిరోజూ నన్నీ పార్కుకి లాక్కువస్తోంది.

నిజానికి నేనే ఆఫీసులో పనిచేయటం లేదు. నిన్ను ఏ మార్చాలనే ఉద్దేశంతో. నా ఫ్రెండ్ పనిచేసే ఆఫీసు అడ్రస్ చెప్పి ఆమెతో నువ్వెప్పుడొచ్చినా నేనిపుడే బయటకు వెళ్ళానని చెప్పమని చెప్పాను. అందుకే నువ్వెప్పుడెళ్ళినా నేను ఆఫీసులో లేని కారణం...

ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే నిన్నంత మోసం వేస్తున్నందుకు నన్ను మన్నిస్తావని.

ఆరోజు తిరుపతి వెళ్ళిన మేము అనుకోని పరిస్థితుల్లో తప్పనిసరిగా రేణిగుంటలో దిగాల్సి వచ్చింది. మా అత్తయ్యగారి అమ్మాయి హఠాత్తుగా చనిపోయిందని తెలిసి పరామర్శించేందుకు దిగక తప్పలేదు. వాళ్ళను చూసి తిరిగి వస్తుంటే భయంకరమైన రైలు యాక్సిడెంట్ అయింది. చాలా మంది చనిపోయారు. ఎవరు ఎక్కడున్నారో ఎవరు బ్రతికారో ఎవరు చనిపోయారో తెలియని స్థితి. ఆ సంగతి పేపరు ద్వారా నీకు తెలిసేవుంటుంది. స్పృహ తప్పిన నన్ను తిరుపతి హాస్పిటల్లో చేర్పించారు. పది రోజులు అసలు నాకేం తెలియదు. తర్వాత నేనెవరో చెప్పాను. అమ్మానాన్న ఏమయ్యారో తెలియదు. డాక్టర్ ఇంటికి వెళ్ళచ్చని చెప్పారు. మా అడ్రస్ చెప్పాను. దగ్గర్లో ఎవరూ లేరా? అని అడిగారు. రేణిగుంటలో మా అత్తయ్యగారున్నారని చెప్పాను. డాక్టర్‌గారే వాళ్ళమనిషినిచ్చి నన్ను రేణిగుంట పంపటానికి నిర్ణయించారు.

మర్నాటి ఉదయం బయలుదేరే ముందు డాక్టర్‌గార్కి చెబుదామని వాళ్ళ ఇంటికి వెళ్ళాను. కానీ ....కానీ ఏం చెప్పను రాజా! తండ్రిలాంటి ఆ డాక్టర్ అప్పటి దాకా దేముడిలాంటి ఆ డాక్టర్ తన నిజ స్వరూపం చూపాడు. అంతే. అతని రాక్షసత్వానికి బలైపోయాను. అతని ఆనందం తీరేవరకూ ఆరోజంతా వాడి రాక్షసానందం అంతులేనిది.

మర్నాడు నన్ను మా వాళ్ళింటికి పంపుతాననే తన గురించి చెబితే నా బతుకే అల్లరి పాలవుతుందని. జరిగిందంతా మర్చిపొమ్మని చెప్పాడు.


మా మామయ్యకి టెలిగ్రాం ఇచ్చాడు.

చచ్చిపోయాననుకున్న నేను బ్రతికి తిరిగి వస్తున్నందుకు మా అత్తయ్య వాళ్ళు ఎంతో సంతోషించారు. అమ్మా నాన్న కూడా బ్రతికే వున్నారని వాళ్ళు నా కోసం అహర్నిశలూ ఎదురుచూస్తూ అనేక ప్రయత్నాలు చేసారని అత్తయ్య చెప్పింది. నా

◆◆◆

అప్పటి దాకా దేముడి లాంటి డాక్టర్.... తన నిజస్వరూపం చూపాడు.

◆◆◆



◆◆◆

# నా సోనీ మాటలు తేనె మాటలు. అందుకే ఇక నుంచీ నీ పేరు 'హనీ!'

◆◆◆

జాడ తెలియక బాధపడుతున్నారని చెప్పింది.

అపుడు మొదటి సారిగా.... రాజా నువ్వే గుర్తుకొచ్చావు. చనిపోయానని భావించే నీకు నేను బ్రతికున్నానంటే ఎంత ఆనందం, కానీ, కానీ నా పరిస్థితి నీకు తెలిస్తే....

అమ్మా వాళ్ళకి టెలిగ్రాం ఇచ్చారు. అపుడు నీకు కూడా తెలుస్తుందని. నువ్వు వస్తావనీ అనుకున్నాను. కానీ అమ్మ చెప్పింది. నువ్వు ఊరిలో లేవని. ఏదో ట్రైనింగ్‌కి వెళ్ళావని. నా బాధ అమ్మకి చెబుదామనుకున్నాను. కానీ ఏం చెప్పను? చెప్పటానికి కూడా నోరు రాలేదు. అలాగే ఉండిపోయాను. అత్తయ్య నన్ను కొన్నాళ్ళు అక్కడే ఉండమంది. నాన్న కూడా కాస్త కోలుకునేదాకా ఉంమకోమన్నారు.

రెండు నెలలు అతిభారంగా గడిచాయి. ఎలాగైనా మనూరువచ్చేయాలనీ మిమ్మల్నందర్నీ చూడాలనీ ఎంతో పిచ్చి కోరిక. హనీ అంటూ వచ్చే నీకేం చెప్పాలో తెలియని అయోమయస్థితి. అవమానం, బాధ, కసి, నామీద నాకే అసహ్యం. ఏదో చేయాలని? ఏం చేయాలి? ఎవరి మీద నా కసి తీర్చుకోవాలి?

ఉన్నట్లుండి నాకో రోజు జ్వరం వచ్చింది. అత్తయ్య కంగారుపడి డాక్టర్ని పిలిపించింది. జ్వరం చూసిన డాక్టర్ ఏం చెప్పారో తెలియదు. కానీ అత్తయ్య మామయ్య శిలాప్రతిమలై పోయారు.

నాకేం అర్థం కాలేదు.

మర్నాడు ఉదయానికే మా అమ్మా నాన్న దిగారు కారణం నాకు తెలియదు.

రావటంతోటే నాన్న ఉగ్రరూపంతో నన్ను చావకొట్టారు. ఎందుకు కొడుతున్నారో అర్థం కాలేదు. అలా చూస్తుండిపోయాను.

ఛా పాపిష్టిదానా! అలా గుడ్లప్పగించి చూస్తావేం? ఏమీ తెలియనట్లు ఎవడువాడు?

ఈ ప్రశ్నతో నాకర్థం అయిపోయింది కారణమేమిటో.

అసలు సంగతి అమ్మా నాన్నలకు తెలిసిందన్న మాట.

అమ్మ ఒత్తిడి ఎక్కువయింది. వాడెవడో చెప్పి చావవే అమ్మ అరిచింది గట్టిగా.

అత్తయ్య అమ్మను కేకలేసింది. అలా బెదిరిస్తే సమస్య తీరుతుందా? ముందు అసలు సంగతి కనుక్కోవాలని. అత్తయ్య నెమ్మదిగా అడిగింది. ఇక నాకు దుఃఖం ఆగలేదు. బావురుమంటు అత్తయ్యకి అంతా చెప్పాను. డాక్టర్ అడ్రస్‌తో సహా.

నాన్న, మామయ్య మర్నాడే వెళ్ళి వెంటనే తిరిగి వచ్చారు. ఆ డాక్టర్ అక్కడ లేడు. బదిలీ అయి వెళ్ళిపోయాడని. ఎక్కడికో కూడ ఎవరూ చెప్పలేదట.

ఇంతకీ ఆ డాక్టర్ ఎందుకూ? అత్తయ్యనడిగాను నెమ్మదిగా.

ఎందుకా? నిన్నిచ్చి పెళ్ళి చేయటానికి.

ఛీ... వాడితోనా.... వాడి రాక్షస రూపం కళ్ళముందు కదలాడింది.

అసహ్యంతో నా ఒళ్ళు గగుర్పొడిచింది.

అయితే పుట్టబోయే నీ బిడ్డకు తండ్రి ఎవరని చెప్పుకుంటావు? నాన్న కంఠం ఖంగుమంది

ఇప్పటిదాకా అమ్మానాన్నలకి ఎలా తెలిసిందా అనుకున్న నాకు అర్థం అయిందపుడు.

అంటే నేను తల్లిని కాబోతున్నానన్నమాట.

అయినా సరే. ఆ దుర్మార్గుడిని చస్తే చేసుకోను. నాన్న కొట్టటానికి చెయ్యి ఎత్తారు. అత్తయ్య ఆపింది. నాకు నెమ్మదిగా నచ్చ చెబుతాననీ ఈ విషయం ఊర్లో తెలిస్తే బాగుండదనీ అమ్మా నాన్న వెళ్ళిపోయారు. తిరిగి అత్తయ్య రోజూ నన్ను ఒత్తిడి చేయసాగింది. ఇక లాభం లేదని ఒకరాత్రి ఇంట్లోంచి బయటకు వెళ్ళిపోయాను. ఆ తర్వాత తర్వాత నా పరిస్థితి ఏమని చెప్పను?

అర్ధరాత్రి భయంలేకుండా ఆడపిల్ల ఏ రోజైతే బయటకు వస్తుందో ఆ రోజే నిజమైన స్వాతంత్ర్య దినం అని బాపూజీ అన్నారట.

కానీ ఈ రోజుల్లో అర్ధరాత్రి కాదు ఆడదానికి పట్టపగలే భయం. వయసులో ఉన్న నా సంగతి చెప్పనక్కర్లేదుగా. ఎందరి చేతులు మారానో. అబార్షన్ చేయించారు బలవంతంగా నా చేత, నా వృత్తికి అడ్డం అని.

చివరకు ఒక భాగ్యశాలి ఈ అభాగ్యురాల్ని వెలకట్టి కొనుక్కొని అందలమెక్కించాడు . ఆ విధి ధారపోశాడు. ఉన్నట్లుండి ఈ లోకం నుంచే నిష్క్రమించాడు.

కానీ నాకిపుడే తోడూ లేదు. డబ్బుంది. ఇల్లుంది. బయట ఎందరితో నా మంచి పరపతి ఉంది. కానీ లేనిది మనశ్శాంతి మాత్రమే.

ఆ రోజు నువ్వు నన్ను బ్రతికున్నావా? అని అడిగినపుడు నీ ద్వారానే మీ అమ్మా నాన్నల గురించి చెబుదామనుకున్నాను. నేనడుగకుండానే నువ్వే చెప్పావు. అక్కడి నా స్థానం గురించి.

నిన్ను చూడగానే నాకేమనిపించిందో తెలుసా? రాజా ఇన్నేళ్ళు నిన్ను చూడకుండా ఎలా బ్రతుకుతున్నాను? ఆ రోజే మీ దగ్గరకొచ్చి రాజా నా బ్రతుకిలా అయిందని చెబితే అపుడు నువ్వేం చేసేవాడివో పోనీ ఇపుడు చెబితే వెంటనే నన్ను

## 'అర్చన'కు ఇష్టమైన 'డ్రెస్'



'అర్చనా పూరన్‌సింగ్' 'జల్వా' చిత్రంలో అర్ధనగ్నంగా నటించి ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. సెక్సీడాన్స్‌లకు, రేప్‌సీన్లకు, స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేస్తూ అందాల విందు చేసే పాత్రలకు ఆమె పేరుగాంచింది. ఆమెను ఈ మధ్య జి.టి.వి లో ఇంటర్వ్యూ చేస్తూ ''మీకు స్విమ్మింగ్ సూట్ బాడీ పెయింట్ ఈ రెంట్‌లో దేనివి ఇష్టపడతారు?'' అని అడిగితే ఆమె వెంటనే 'బాడీ పెయింట్' అని చెప్పింది. బాడీ పెయింట్ అంటే నగ్నంగా వున్న శరీరం మీద పెయింట్‌ను డ్రెస్‌గా దిద్దుకోవటం అన్న మాట. ఆ మధ్య పూజాభట్ చేసినట్లు!



## జూ. దేవానంద్ 'పాట్లు'

'దేవానంద్' ట్రూ కాపీగా పేరుగాంచిన 'కిశోర్ భానుశాలీ' తనను ప్రజలు గుర్తించాలని నానాపాట్లు పడుతున్నాడు. గతంలో ఒక చిత్రంలో 'దేవానంద్' నటించాడు. ఇప్పుడు 'మాధురీ దీక్షిత్'గా మారుతున్నాడు. అంటే 'ఫౌలాద్ కె దుశ్మన్' చిత్రంలో అతను 'బేటా' సినిమాలో మాధురీ దీక్షిత్ ధక్ ధక్ పాటలో ధరిం[illegible] [illegible]త్రంతో పాటు ఆమెలాగా నటిస్తున్నాడట. ఒరిజినాలిటీ లేకపోతే అలాంటి పాట్లు తప్పవు మరి!

---

నేను నిందించుకున్నాను. ఒకవేళ నా గతాన్ని పట్టించుకోకుండా నువ్వు నన్ను కోరితే ధ ఈ ఆలోచన నాకే బాగాలేదు. ఏది ఏమైనా నా గతం నీకు తెలియకూడదు. అందుకే నన్ను మీ దృష్టిలో నన్నా పవిత్రంగా చూసుకోవాలి. నువ్వెప్పుడూ నాకు కనిపిస్తూ ఉండాలి. కానీ నేను నిన్ను ఏ మాత్రం పట్టించుకోకుండా ఉండాలి. నీకు మాత్రం శారీరకంగా లొంగకూడదు. కానీ నిన్ను చూడగానే నా మనశ్శరీరాలు రెండూ నా మాట వినవు. నా వశంలో ఉండవు. బలవంతముగా ఎంతో కష్టంగా నిన్ను నా చూపు నుంచీ తప్పించుకొంటున్నాను. ఇక ఎన్నో రోజులు ఇలా సాగవని నాకు తెలుసు. నాకూ చివరిసారిగా ఒక్కసారి నీకు మనస్ఫూర్తిగా లొంగిపోవాలని ఉంది.

కానీ పవిత్రమైన నీకు అంతటి అన్యాయాన్ని చేయలేను. క్షమించు. ఈనాటి నీ ప్రవర్తనతో ఇక నిన్ను ఆపలేనని అర్థం అయిపోయింది. అందుకే చివరి సారిగా ఈ నిర్ణయానికొచ్చాను. నాకున్న ఈ చిన్న ఇల్లు కొద్దిపాటి బాంక్ బాలన్సు నీ పేర రాయించాను. నీకు కనిపించినట్లుగా గానీ మా వాళ్ళకి తెలియనీయకు. నీ స్వీట్ హనీ ఇపుడు అన్నింటికీ అతీతురాలు. భగవంతుడు ఎంతటి కరుణామయుడో ఇపుడు నాకు అర్థం అవుతోంది.

చివరి సారిగా నన్ను నీ దగ్గరకు చేర్చాడు. నాకిపుడెంతో హాయిగా ఉంది. తేలికగా ఉంది. నా మనసూ శరీరమూ రెండూ దూదిపింజల్లా గాలిలో తేలుతున్నాయి. అబ్బ. ఎంత హాయిగా శాంతిగా ఉం దో. చాలు. ఈ తృప్తి ఈ జన్మకి చాలు.

ఎప్పటికీ నీదైన
నీ హనీ.... స్వీట్

"రాజా అంటే మీరేనా..." తలుపు తీసి ఎదురుగా నిల్చున్న రాజాని చూసి. ప్రశ్నించాడా వ్యక్తి.

"అవును"

"మీకీ ఉత్తరం ఇయ్యమన్నారు"

"ఎవరు?"

"మిసెస్ సోని".

"సోనీ.....?"

"అవును నేనామె అడ్వొకేట్‌ని".

"రండి... రండి..." లోపలికి ఆహ్వానించాడు.

లోపలికి వచ్చి కూర్చున్నాడా వ్యక్తి.

"సోనీ సోనీ... నాకెందుకుత్తరం పంపింది" తడబడుతూ అడిగాడు రాజా.

"సారీ మిష్టర్ రాజా! నాకు వివరాలు తెలియవు. ఒక్కసారి మీరామెను కలిస్తే..."

రాజా గుండె దడదడలాడింది. సోనీ ఇంటి దగ్గరనుంచీ వచ్చిన నుంచీ అతని మనసు మనసులో లేదు. తను ఎంత తొందరపడ్డాడో తనకి తెలుసు. సోనికి ముఖం ఎలా చూపించాలో అర్థం కాలేదు. ఆమె పరిస్థితి అంతా తనకి వివరంగా చెప్పిన ఆమె మిత్రురాలు పదే పదే చెప్పింది. తనకి తెలిసినట్టుగా ఏమాత్రం ప్రవర్తించవద్దని.... ఇప్పటికే కుంగిపోయిన ఆమెని మరింత బాధపెట్టనని ప్రామిస్ చేశాకే ఇంటి అడ్రస్ చెప్పింది. అసలు తను ఆమెకి అంతా చెప్పి... తనదాన్ని చేసుకోవాలని ఆశతో ఆమె దగ్గర కెళ్ళితొందరపడ్డాడు. పిచ్చి సోనీ! తనకి తెలియదని మనసులో ఎంత బాధపడుతుందో.

నిన్నంతా సోనీని కలువలేదు. పార్కుకి వెడదామని మనసెంత లాగినా బలవంతంగా నిగ్రహించుకుని అలా కూర్చునే ఉన్నాడు. ప్రతిక్షణం నరకం అనుభవిస్తూ .

"మిష్టర్ రాజా!" ఉలిక్కిపడ్డాడు రాజా.

"రాత్రి ఆమె మా ఇంటికొచ్చి మీ అడ్రస్ ఇచ్చి ఈ ఉత్తరం మీకు అందజేయమనీ, ఎలాగైనా ఒక్కసారి కలవమని చెప్పమన్నారు. తప్పకుండా కలవండి. ఆమె మీ కోసం వెయిట్ చేస్తుంటారు. వస్తాను"నెమ్మదిగా లేచాడు లాయర్.

"ఆగండి. కొంచెం కాఫీ తీసుకుని...."

"సారీ... కోర్టుకి టైమ్ అయింది".

"థాంక్స్ సార్. నా అడ్రస్ కనుక్కొని శ్రమ అనుకోకుండా ఇలా వచ్చినందుకు".

"నెవ్వర్ మైండ్ ... సోనీ నా బిడ్డలాంటిది. ఆమె సంతోషం కోసం నేనేమైనా చేస్తాను. డోంట్ థింక్ అదర్‌వైస్"

"ఆమెని తప్పకుండా కలువు. ఉంటాను..." చనువుగా భుజం తట్టి [illegible]ళ్ళిపోయడాయన. ఆయనకు కూడా [illegible] ఆనందంగ[illegible]ఉంది.

సోనీ ఇన్నాళ్ళకు సరైన జంటని ఎన్నుకున్నందుకు చక్కని నిర్ణయం తీసుకున్నందుకు.

"పాపం! ఆయనకేం తెలుసు! సోనీ తుది నిర్ణయం.

రాజాకెంతో సంతోషంగా ఉంది. సోనీ తనను అపార్థం చేసుకోలేదు. మనకు ఉత్తరం రాసింది. తనని రమ్మని పిలిచింది. మనసు రమ్మంది. నిజం .... రమ్మంది.

పట్టరాని ఆనందంతో గబగబా స్నానం చేసి త్వరగా రెడీ అయి ఉత్తరాన్ని ముద్దుపెట్టుకుని చదవకుండానే జేబులో పెట్టుకుని సోనీ ఇంటికి బయలుదేరాడు.

కానీ.......

తాను చూసేది సోనీని కాదనీ... ఆమె శవాన్ని మాత్రమే ననీ....

తాను వెళ్ళేది ఆమె ఇంటికి కాదని...... ఆమె అంతిమ యాత్రకేననీ..... అతనికి తెలియదు.

అతని స్వీటీ... అతని హనీ... ఇంక లేదనీ.

తిరిగి రాదనీ......

అతనికి అసలే తెలియదు

●